
18 సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
1 ఏప్రిల్ 2025 | మంగళవారం | పేజీలు : 10

# అగ్ని ప్రమాదాలకు అడ్డాగా మారుతున్న జల్‌పల్లి





2 లో

# ఈద్ ముబారక్..!



## • పవిత్ర ఆరాధనలకు క్రమశిక్షణలకు దాతృత్వానికి ప్రతీక రంజాన్ • వేడుకల్లో ప్రభుత్వం చీఫ్ విప్ పట్నం, ఎమ్మెల్యే బుయ్యని

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 31)ః తాండూరు పట్టణంలో సోమవారం నాడు రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ రంజాన్ వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తోపాటు పలువు రు నేతలు,ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పట్టణ సమీపంలోని ఖం జాపూర్ గుట్ట దగ్గర ఉన్న ఈద్గాలో చెంగేష్పూర్ రోడ్డు మార్గంలో ఉన్న మరో ఈద్గా లో జరిగిన ప్రార్థనా కార్యక్రమంలో మహేందర్ రెడ్డి తోపాటు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ముస్లిం సోదరులతో ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ రంజాన్ పండగ శుభాకాంక్ష లు తెలిపారు. రంజాన్ పండుగ పవిత్ర ఆరాధనలకు, క్రమశిక్షణలకు, దాతృత్వా నికి ప్రతీక రంజాన్ అని పేర్కొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి వీరు ప్రార్థనలు చేశారు. డీసీసీబీ వైస్ చైర్మెన్ రవిగౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు:దారాసింగ్, కరణం పురుషోత్తం రావు, డాక్టర్ సంపత్ కుమార్, అబ్దుల్ రవూఫ్, సురేందర్ రెడ్డి, లొంక నర్సింహులు, నర్సిరెడ్డి, ప్రభాకర్ గౌడ్,బంటు వేణు,ఉదయ్ భాస్కర్ రెడ్డి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

### తాటి చెట్టుపై నుంచి పడి

# గీత కార్మికుడి మృతి

- సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించిన పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి
- బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సుధాకర్ గౌడ్ ఉపాధ్యక్షులు చంద్రయ్య



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 31) : తాటి చెట్టుపై నుండి జారిపడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని ఆరుట్ల గ్రామంలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం ఆరుట్ల గ్రామానికి చెందిన పాశం బుచ్చయ్య గౌడ్ (65) కుల వృత్తిలో భాగంగా ఎప్పటిలాగే సోమవారం ఉదయం కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు నడుముకు ఉన్న మోకు జారడంతో, బుచ్చయ్య గౌడ్ తాటి చెట్టుపై నుండి కిందపడి అక్కడిక్కడే మృతి చెందాడు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడంతో మిగతా 2లో

# రాజీవ్ యువ వికాస పథకానికి అర్హులు దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి

## • రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క • రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్




వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా అధికారులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 31)ః రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్య లు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరా బాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భం గా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులం దరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లా డుతూ... రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించి న వివరాలను అధికారులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎస్సీ అభివృద్ధి అధికారి మల్లేశం, డిటీడిఓ కమలాకర్ రెడ్డి,డిపిఓ జయసుధ, బీసీ ఉపేందర్, హనుమంతు రావు, మహేశ్వర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలకు అడ్డాగా మారుతున్న జల్‌పల్లి

● ప్రత్యక్షంగా పరోక్షంగా అగ్నికి ఆహ్వానం పలుకుతున్న గోదాములు ● రోజు ఏదో ఒకచోట జల్‌పల్లిలో అగ్ని మంటలు ● పొగతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి ● సోఫా గోదాంలో భారీ అగ్నిప్రమాదం ● అగ్ని ప్రమాదం అరికట్టా లంటున్న స్థానికులు

జల్‌పల్లి,మేజర్‌న్యూస్(మార్చ్ 31): జల్ పల్లిలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ గోదాములు, కాలుష్య రహిత పరిశ్రమలతో అగ్ని ప్రమాదాలకు అడ్డగా మారుతుంది. రోజు ఏదో ఒకచోట అగ్ని మంటలు చెలరేగటం, ఇండ్లకు ఆనుకొని గోదాములు నిర్మించడం, దీంతో మంటలు చెలరేగి, జల్ పల్లి పర్యావరణాన్ని పాడుచేస్తూ, ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడడం శర మామూలయింది. ప్రత్యక్షంగా షార్ట్ సర్క్యూట్ తో మంటలు అంటుకొని గోదాములు ఖాళీ బూడిద అవుతున్నాయి. మరో పక్క పరోక్షంగా రోజు ప్లాస్టిక్ గోదాములకు చెందిన వేస్టేజ్ ప్లాస్టిక్ ను కాలుస్తూ, పొగతో ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. జల్ పల్లి మున్సిపాలిటీలో సోఫా పరుపుల తయారీ కంపెనీ లో సోమవారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. రంజాన్ పండుగ సందర్భంగా సోఫా పరిశ్రమలు పనిచేసే సిబ్బంది ఉదయం నమాజ్ చేసి నిద్రలో ఉండగా, ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగి భారీగా మంటలు ఏర్పడ్డాయి. దీంతో స్థానికులు పహాడీ షరీఫ్ పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే పహాడీ షరీఫ్ ఎస్సై లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని, అగ్నికిమాపక ఫైర్ సిబ్బందితో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే మంటలను అర్పిన అందులో గల స్పాంజ్ సామాగ్రి పూర్తిగా ఖాళీ బూడిదయ్యింది. ప్రమాదవశాత్తు ఎవరికి ప్రాణనాష్టం జరగలేదు. కానీ లక్షల్లో ఆస్తి నష్టం జరిగిందని కంపెనీ సిబ్బంది తెలిపారు. అయితే గత కొన్నాళ్లుగా జల్ పల్లి గ్రామంలో చార్మినార్ కు చెందిన మొహమ్మద్ అనే వ్యక్తి గుట్టుచప్పుడు కాకుండా ఇండ్ల మధ్యలో



పరుపులకు సంబంధించిన, స్పాంజ్ కంపెనీన ఏర్పాటు చేసి వ్యాపారం నిర్వహిస్తూ, లక్షల్లో సంపాదిస్తున్నాడు. తమ ఇండ్లకు మధ్యలో ఇలాంటి అగ్ని ప్రమాదాలు చెందిన కంపనీ ఉందని స్థానికులకు తెలియకుండా అగ్ని ప్రమాదాలకు అడ్డాగా మారుస్తున్నారని స్థానికులు కోపోద్రోక్తులవుతున్నారు. భారీ మంటలు రావడంతో ఇండ్లలో కూడా మంటలు వ్యాపించి, పొగతో స్థానికులు బయటికి పరుగులు తీసే పరిస్థితి ఆక్కడ నెలకొంది. అయితే ఇది ఇలా ఉంటే జల్ పల్లిలో ఇలాంటి అగ్ని మంటలు రోజు ఏదో ఒకచోట జరుగుతున్నాయని, వాటి ద్వారా పొగ వ్యాపించి, దీర్ఘ కాలిక రోగాలు వ్యాప్తి చెంది, చిన్నపిల్లలు, పెద్దవాళ్లు అనేక ఇబ్బందులు పడుతున్నారు. జల్ పల్లిలో రాత్రి పగలు అనే తేడా లేకుండా, మంటలు చెలరేగుతున్నాయని పరిస్థితి ఇలానే ఉంటే జల్ పల్లిలో ప్రజలు రోగాలతో బ్రతకలేని పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు బాధతో కుమిలిపోతున్నారు. అధికారులు, పోలీసులు చర్యలు ఎందుకు చేపట్టడం లేదని స్థానిక ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ప్లాస్టిక్ గోదాములు, పరుపులు ఇతరత్రా పరిశ్రమలతో అనుమతులు లేకుండా నడుస్తున్న కంపెనీలపై అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు ప్రజలు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

● ఈద్గాల వద్ద ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
● ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు



రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న షేక్ అఫ్జల్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 31):
రంజాన్ పండుగను జల్ పల్లి మున్సిపాలిటీ లో ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. నెల రోజులపాటు సాగిన పవిత్ర రంజాన్ మాసం తర్వాత ఆదివారం సాయంత్రం నెలవంక కనిపించడంతో,సోమవారం ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలు ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించి, చిన్న పెద్ద తేడా లేకుండా ఈద్గాలు, మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జల్ పల్లి, పహాడీ షరీఫ్, వాదియే ముస్తఫాలోని ఈద్గాల వద్ద ముస్లింలు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రార్థనలు నిర్వహించారు. ఈద్గాల వద్ద ముస్లిం మతపెద్దలు ఖురాన్ ప్రవచనాలు బోధించారు.అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు అలింగణం చేసుకొని (ఈద్-ఉల్-ఫితర్) రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గాల వద్ద ఉన్న తమ బంధువుల సమాధుల వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు. ఈద్గాల వద్ద ముస్లింలు ప్రార్థనలు నిర్వహించేందుకు ముస్లిం మతపెద్దలు ప్రత్యేక



ఈద్గాల వద్ద ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

ఏర్పాట్లు చేశారు. ఇస్లాం సాంప్రదాయ ప్రకారం రంజాన్ పర్వదినం మరుసటి రోజు (షవ్వాల్ నెల రెండవ రోజు) నుంచి 6 రోజుల పాటు ఉపవాస దీక్షలను ముస్లింలు పాటిస్తారు. రంజాన్ పండుగను పురస్కరిం చుకొని స్థానిక నాయకులు షేక్ జహంగీర్, షేక్ అఫ్జల్, అలీ మన్సూరి, సయ్యద్ అబ్దుల్ రాఫ్, షర్ఫుద్దీన్ హమేద్, దస్తగీర్, హసన్ షా, ఫెరోజ్, సయ్యద్ హుస్సేన్ తదితరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ సందర్భంగా ముస్లింలు నిర్వహించే ప్రార్థనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఈద్గాల వద్ద పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, సైబర్ క్రైమ్ డిసిపి నాగలక్ష్మి, అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, మహేశ్వరం ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి, పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి, బాలాపూర్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



పోలీస్ బందోబస్తును పరిశీలిస్తున్న డీసీపీ సునీత రెడ్డి

# నందిగామలో వైభవంగా అయ్యప్ప మహాపడిపూజ

● ముఖ్య అతిధులుగా హాజరై పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు



అయ్యప్ప మహాపడిపూజలో ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే, భక్తులు, నాయకులు

నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 30): నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్పదేవాలయంలో గురుస్వామి గిరీష్‌నాయర్ ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ శాసనమండలి సభ్యులు నగారకుంట నవీన్‌కుమార్‌రెడ్డి, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్, జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, కొత్తూర్ మాజీ ఎంపిపి పిన్నింటి మధూసూధన్‌రెడ్డి, నందిగామ మాజీ సర్పంచ్ జిల్లెల వెంకట్‌రెడ్డి, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల మాలధారణ భక్తులు, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైనవారందరు మాలధారణ గురుస్వామి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పడివందనం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అల్పాహారం మాజీ ఎంపిటిసి సభ్యులు, మాలధారణ గురుస్వామి కొమ్ము కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా భక్తుల శరణుఘోషతో నందిగామ మండల కేంద్రం అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు చంద్రపాల్‌రెడ్డి, కుమార్‌గౌడ్, నాయకులు, మాలధారణ గురుస్వాములు, భక్తులు దేవేందర్, బాతుక లక్ష్మయ్య, హరిజీవన్, దేపల్లే అశోక్‌గౌడ్, బంటారం సుదర్శన్‌గౌడ్, కృష్ణ, బి. కృష్ణ, వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడి మృతి



సంఘటన స్థలానికి వెళ్లి పరామర్శిస్తున్న పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్దన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి... కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. విషయం తెలుసుకున్న పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్దన్ రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం పరంగా అందాల్సిన సహాయం త్వరగా అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి :**
తాటి చెట్టుపై నుంచి జారిపడి మృతి చెందిన పాశం బుచ్చయ్య గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షులు చంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా, తాడి కార్పోరేషన్ నుండి దహన సంస్కారాలకు రూ.25 వేలు తక్షణ ఆర్థిక సాయాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

● ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు



ఆరుట్ల ఈద్గా వద్ద చిన్నారుల ఆలింగనం

మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 31) : మండల వ్యాప్తంగా రంజాన్ పర్వదిన వేడుకలు సోమవారం ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ఉదయాన్నే ముస్లింలు ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక నమాజ్, ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చిన్నా పెద్దా తేడాలేకుండా ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆరుట్లలోని ఈద్గా వద్ద పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్దన్ రెడ్డి, వీఆర్‌వన్ ఫౌండేషన్ అధినేత వెంకటేశ్వర్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్, పంది రమేష్, కిసాన్ సెల్ మండల అద్యక్షుడు కావలి బుగ్గరాములు, మండల నాయకులు గుడ్డిమల చంద్రయ్య, మాదగోని జంగయ్య గౌడ్ , రాజు గౌడ్ తదితరులు ముస్లింలను కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలపారు. ఈ కార్యక్రమంలో ఎండీ యూసఫ్ అలీ, సలాం, జానీపాషా, గఫార్, అజీమ్, సద్దాం, ఇర్ఫాన్, జిలానీ, ఖలీల్, బురాన్, పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న కొంగర విష్ణువర్దన్ రెడ్డి



ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి

# రాజీవ్ యువ వికాసం - అర్హులందరూ దరఖాస్తు చేయండి

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం
- భారీ స్పందన, మరింత అవగాహన అవసరం




వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,కలెక్టర్ గౌతం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 31): రాజీవ్ యువ వికాస పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. సోమవారం సాయంత్రం హైదరాబాదులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

**పథకం ముఖ్యాంశాలు:** ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించనున్నారు. ఈ పథకం అమలుతో నిరుద్యోగం తగ్గుతుందని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**రుణ రాయితీ వివరాలు:**
రూ.50,000 లోపు రుణం: 100శాతం మాఫీ,
రూ.1 లక్ష లోపు రుణం: 90శాతం మాఫీ,
రూ.1-2 లక్షల వరకు: 80శాతం రాయితీ,
రూ.2-4 లక్షల వరకు: 70శాతం రాయితీ;
ఈ రాయితీ అనంతరం మిగిలిన మొత్తాన్ని బ్యాంకుల ద్వారా అందిస్తారు. ఈ పథకం ఒక్క కుటుంబంలో ఒకరికి మాత్రమే వర్తిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షల లోపు, పట్టణాల్లో రూ.2 లక్షల లోపు ఉండాలని నిబంధనలు పేర్కొంటున్నాయి. అర్హులందరూ తమ సంబంధిత పత్రాలను మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేయాలని సూచించారు.

**మేడ్చల్ జిల్లాలో అమలు పురోగతి:**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాస పథకానికి భారీ స్పందన లభిస్తోందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 15,500 దరఖాస్తులు నమోదైనట్లు పేర్కొన్నారు. మూడు రోజుల సెలవుల నేపథ్యంలో గడువు పొడిగించాల్సిన అవసరం ఉందని అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో ప్రజాపాలన కేంద్రాలను ఏర్పాటు చేసి, మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో...కూకట్పల్లి ఎమ్మార్వో స్వామి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- రంజాన్ వేడుకలు జరుపుకున్న ముస్లి సోధరులు



చిన్నారుల ఆలింగనం

యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 31): మండల వ్యాప్తంగా సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు, యాలాల కేంద్రంలో ఈద్గా వద్దకు ముస్లింలు చేరుకుని నమాజ్ చేసి ఒకరికొకరు అలింగనం చేసుకుంటూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్ష లు తెలియజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అనిప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు తెలిపారు,మాజీ కో ఆప్షన్ జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా ముస్లిం పెద్దలుఉన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గోనెగారి శ్రీనివాస గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య, ఉపాధ్యక్షలు మోహిజ్, కార్యదర్శి హైమద్, సహాయ కార్యదర్శి గొల్ల చందు,యూత్ అధ్యక్షులు మారుతి, అధ్యక్షులు అశోక్ నాయి తదితరులు పాల్గొన్నారు.



ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న రాజేందర్ రెడ్డి



# భక్తి, శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

- ఉమ్మడి కీసర మండలంలోని నాగారం, ధమ్మాయి గూడ మున్సిపల్ పరిధిలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహణ





కీసర, మేజర్ న్యూస్ (మార్చి 31):ఉమ్మడి కీసర మండలంలోని నాగారం, ధమ్మాయి గూడ మున్సిపల్ పరిధిలో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తి, శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పండుగ సందర్భంగా మసీదులు, ఈద్గాలు విశేషంగా ముస్తాబయ్యాయి. తెల్లవారుజాము నే ప్రత్యేక నమాజులు నిర్వహించగా, అనంతరం ప్రజలు పరస్పరం కౌగిలించు కొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ముస్లిం సోదరులు రంజాన్ నెల పొడవునా ఉపవాస దీక్షను పాటించి, ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఈద్-ఉల్-ఫితర్‌ను ఘనంగా జరుపుకున్నారు. పండుగ ప్రత్యేకతగా పేదలకు దానం చేయడం, బంధుమిత్రులను ఆహ్వానించి విందు ఏర్పాటు చేయడం కనిపించింది. నవమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సౌహార్దంతో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నాగారం, ధమ్మాయి గూడ ప్రాంతాల్లో పండుగ సందడి అలరారగా, పిల్లలు కొత్త బట్టలు ధరించి హర్షాతిరేకంతో తళుక్కుమన్నారు. స్థానిక నాయకులు, అధికారులు పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల మధ్య ఐక్యతను ప్రోత్సహించారు. రంజాన్ వేడుకలతో నాగారం, ధమ్మాయి గూడ మున్సిపల్ పరిధి ఆనందోత్సాహాలతో కళకళలాడింది!



## పౌరాణిక నాటకాలు నేటి సమాజానికి

# స్ఫూర్తిని పెంపొందిస్తాయి

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్
- రూ.10 వేలు అందచేసిన జిల్లా కాంగ్రెస్ యువ నాయకుడు రుద్రారం మైపాల్‌రెడ్డి

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 31): పౌరాణిక నాటకాలు నేటి సమాజానికి స్ఫూర్తిని పెంపోదిస్తాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి , పెద్దేముల్ మండల మాజీ జడ్పీటీసీ సభ్యుడు ధారాసింగ్ అన్నారు. అదివారం రాత్రి పెద్దేముల్ మండల గోపాల్‌పూర్ గ్రామంలో మునిరంగ స్వామి పౌరాణిక నాటక కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు ధారాసింగ్‌తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మైపాల్‌రెడ్డి, తాండూరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు , మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రసిడెంట్ మహేష్, నాయకులు జైపాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి,లక్ష్మన్,రమేష్, జనార్ధన్‌లు పాల్గోని పౌరాణిక నాటకాన్ని ప్రారంభం చేశారు.పౌరాణిక నాటకానికి జిల్లా యువ నాయకుడు, రుద్రారం మైపాల్‌రెడ్డి రూ.10వేల నగదును వారికి అందచేశారు. అనంతరం గోపాల్‌పూర్ గ్రామ ప్రజలు, కళాకారులు, భజన మండలి భక్తులు నాయకులను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ, కృష్ణ, శ్రీనివాస్, మాణిక్యప్ప, నర్సిములు,కృష్ణప్ప, హన్మంతు, అనంతయ్య, నర్సిములుతో పాటు తదితరులు పాల్గోన్నారు.అనంతరం పలువురు మాట్లాడుతూ నేటి కంప్యూటర్ యుగంలో కూడ గ్రామాలల్లో పౌరాణిక నాటకాలు కొనసాగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

# కీసరలో శ్రీ పెద్దమ్మ, రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవాలు ప్రారంభం

- భక్తుల రద్దీకి ఆలయ కమిటీ సన్నాహాలు



కీసర,మేజర్ న్యూస్ (మార్చి,31): కీసరలో నేటి నుండి శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ పెద్దిరాజు, శ్రీ రేణుక ఎల్లమ్మ, జమదగ్ని మునిరాజు కళ్యాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆనబోయిన జంగయ్య ముదిరాజు తెలిపారు. మంగళవారం ఉదయం 10:00 గంటలకు అమ్మవార్లకు పుట్ట కమ్ముట, పుట్టబంగారం తెచ్చుట జరుగనుంది. సాయంత్రం 5:00 గంటలకు గంగ తిప్ప ఊరేగింపు ఘనంగా నిర్వహించబడుతుంది.

**బుధవారం కార్యక్రమాలు:** ఉదయం 7:00 గంటలకు - గణపతి పూజ, పుణ్యాహవాచనం, శ్రీ పెద్దమ్మ ఏల్లమ్మ పంచామృత అభిషేకం, శ్రీ దుర్గాసూక్త, శ్రీ సూక్త హోమం.
ఉదయం 9:00 గంటలకు - లందకు గటం, కుండకు పోవుట.
ఉదయం 10:00 గంటలకు - శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం.
ఉదయం 11:30 గంటలకు - శ్రీ రేణుక ఎల్లమ్మ, జమదగ్ని మునిరాజుల కళ్యాణ మహోత్సవం.
మధ్యాహ్నం 12:30 గంటలకు - ఒగ్గు రమేష్ చౌదర్‌పల్లి బృందం ఆధ్వర్యంలో అగ్నిగుండం తొక్కుట, పెద్దపటం తొక్కుట, గొలుసు తెంపుట, వీరబోణం తీర్చుట.
మధ్యాహ్నం 1:00 గంటలకు - అన్నప్రసాద వితరణ కార్యక్రమం.
మధ్యాహ్నం 2:30 గంటలకు - రేణుక ఎల్లమ్మ తల్లికి నాగవెల్లి సమర్పణ.
మధ్యాహ్నం 3:00 గంటలకు - రేణుక ఎల్లమ్మ తల్లి మేకను గావు పట్టుట.
సాయంత్రం 5:00 గంటలకు - శ్రీ పెద్దమ్మ, శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవార్లకు బోనాలు సమర్పణ. కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆనబోయిన జంగయ్య ముదిరాజు మనవి చేశారు.

# నాగారంలో ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

కీసర, మేజర్ న్యూస్(మార్చి,31):
నాగారం మున్సిపాలిటీ 15వ వార్డు, ఈస్ట్ గాంధీ నగర్‌లోని శ్రీ శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ 7వ వార్షికోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ 15వ వార్డు కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భక్తిశ్ర ద్ధలతో జరిపారు.ఈ వేడుకల్లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండారు మల్లేశ్ యాదవ్, 5వ వార్డు మాజీ కౌన్సిలర్ అన్నం రాజు శ్రీనివాస్, 20వ వార్డు కౌన్సిలర్ అన్నం రాజు సురేష్, మాజీ వార్డు సభ్యుడు చిన్నం రాజు సాయినా థ్ గౌడ్ పాల్గొన్నారు. స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా మాదిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, "స్వామివారి ఆశీస్సులతో ఈ వేడుకలను ప్రతీ ఏడాది ఘనంగా నిర్వహిస్తు న్నాం. భక్తుల సహకారం వల్లే ఆలయ అభివృద్ధి సాధ్యమైంది. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాం" అని తెలిపారు.

# కందుకూరులో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు




నేదునూరులో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లీం సోదరులు

కందుకూరు, మేజర్‌న్యూస్ (మార్చి 31): కందుకూరు మండలంలో పలు గ్రామాలలో పవిత్ర రంజాన్ వేడుకలు ముస్లీం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. రంజాన్ పురస్కరించుకుని సోమవారం ఈద్గాల వద్ద సామూహిక ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రతి వ్యక్తి దానగుణం కలిగి ఉండాలని, తనకు ఉన్న దాంట్లో దానం చేయడమే గొప్ప లక్ష్యంగా భవంతుడు పేర్కొన్నారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు మహ్మద్ ప్రవక్త చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. మండలంలోని కందుకూరు, మహమ్మద్‌నగర్, దెబ్బడగూడ, దాసర్లపల్లి, నేదునూర్,బాచుపల్లి, పులిమామిడి,కొత్తగూడ, గూడూరు,లేమూర్, సరస్వతిగూడ, అగర్‌మియాగూడ, బేగంపేట్,గుమ్మడవెల్లి గ్రామాలలో రంజాన్ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి అంతా సుభిక్షంగా ఉండాలని.. ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించాలని అల్లాను ప్రార్థించారు.

★నేదునూరులో పవిత్ర రంజాన్ పురస్కరించుకుని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

★మహమద్ నగర్ (మఖాన్), కందుకూరులో రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈద్గావద్ద ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.



మహామద్‌నగ ర్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఈసందర్భంగా సీఐ కె.సీతారాం, ఎస్.ఐ సైదులు పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

★గూడూరులో రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అలీ, మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి.షరీఫ్, అత్తర్ ఫాషా, అజ్జు, చాంద్ పాషా, రహీం,అబుకర్, షకీల్, దస్తగిరి, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.



గూడూరులో ఈద్గావద్ద శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లీం సోదరులు

# ఘనంగా రంజాన్ వేడుకలు

- భక్తిశ్రద్ధలతో పండుగలు జరుపుకోవాలి
- పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి



రంజాన్ పండుగ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 31) ః పవిత్ర రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టారు. ఆదివారం రాత్రి నెలవంక కనిపించడంతో సోమవారం రంజాన్ పండుగను జరుపుకున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఈద్గా ప్రాంగణంలో సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మండల మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్‌లు ఈద్గా ప్రార్థన మందిరంలో ముస్లీం మత పెద్దలతో కలిసి ప్రార్థనలు చేసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... భక్తిశ్రద్ధలతో పండుగలు జరుపుకోవాలని, కులమతాలకతీతంగా పండుగలు జరుపుకోవాలన్నారు. పండుగలతో స్నేహసం బంధాలు మెరుగుపడుతాయన్నారు. ముస్లీం మతపెద్దలు ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేశారు. అదేవిధంగా మండలంలోని ఆలూర్, కందవాడ, ముడిమ్యాల, ఇబ్రహింపల్లి, జాజుగుట్ట తదితర గ్రామాల్లో మసీదుల వద్ద మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దీంతో ఈద్గా,మసీదుల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం వెల్లువిరిసింది. ముస్లీం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈకార్యక్రమంలో ముస్లీ సోదరులు బాసిత్, ఖాదర్, జహంగీర్, గౌడ్, మహమూద్, రియాజుద్దిన్, జాఫర్, అక్బర్, ఖలీల్, ఖాయూమ్, ఫయాజ్, చాన్‌పాషా, ఉస్మాన్, ఖాజామియా, రహీం, రహమాన్, ఫిరోజ్, ఖాదర్, తాజోద్దిన్, షఫీయోద్దిన్ తదితరులు ఉన్నారు.



రంజాన్ శుభకాంక్షలు తెలుపుకుంటున్న చిన్నారులు

# ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలి

## ఎన్ఎస్ఎస్ డాక్టర్ జి. నర్సింహులు

మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి31): ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య వ్యవస్థలో బలపరచాలని పటిష్ట పరచాలని ప్రజలను ఎన్ఎస్ఎస్ ఆఫిసర్ డాక్టర్ నర్సింహులు కోరారు.మండలంలోని సుభాన్‌పూర్, దిలావర్‌గూడ గ్రామాల్లో ఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటును నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఐదవ రోజు ఎన్ఎస్ఎస్ యూనిట్ 1-3 ప్రత్యేక శిబిరము కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఓటరు చైతన్య ర్యాలీలో భాగంగా వీధి వీధినా నినాదాలు చేస్తూ ఓటు యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ రెండు గ్రామాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఓటరు చైతన్య ర్యాలీని నిర్వహించి 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులు తప్పకుండా ఓటు నమోదు చేసుకోవాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తూ ఓటర్ నమోదు చేసుకొని వారి వివరాలను సేకరించడం జరిగింది. శ్రీశైలం జిల్లా పరిషత్ హై స్కూల్ సుభాన్ పూర్ ప్రత్యేక శిబిరాన్ని సందర్శించి విద్యార్థులకు లక్ష నిర్దేశం చేసి ప్రస్తుత సమాజంలో ఉన్న చెడు అలవాట్లను ముఖ్యంగా సెల్ ఫోన్ల వాడటం వల్ల కలిగే దుష్ప్రభావాలను, సోషల్ మిడియా పట్ల అప్రమత్తంగా ఉండి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, ప్రస్తుతము ఉన్నత విద్యలో ప్రభుత్వ ఉద్యోగాలను పొందడంలో పరీక్షలలో మహిళలు ముందంజలో ఉన్నారని రానున్న రోజులు మహిళా సాధికారికత దోహదం చేస్తాయని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ ఎం. మధుకర్ రావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొనడం జరిగింది.



ఓటు నమోదు చేయాలని అవగాహన కల్పిస్తున్న ఎస్ఎస్ఎస్ సభ్యులు

# 4 నుంచి శ్రీ లక్ష్మీ నర్సింహ్మా స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 31): గండిపేట్ మండల పరిధిలోని పుప్పాల గూడ శ్రీ లక్ష్మీ నర్సింహ్మా స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు వివరించారు. అందులో భాగంగా ఈ నెల 4 వ తేదీన బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయని వివరించారు. మొదటి రోజు ఉదయం స్వస్తి వాచనం, స్వామివారికి నివేదన, సాయంత్రం అంకురార్పణం, పుట్టమన్ను తేవడం, లఘు హోమం, స్వామివారికి నివేదన, తీర్థ ప్రసాదాలు, 5 వ తేదీన ధ్వజారోహణం, నిత్యహోమం, స్వామివారికి అభిషేకం, సాయంత్రం నిత్య హోమం, మంటపారాధన, స్వామివారికి నివే దన, తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమాలు, 6 వ తేదీన ఉదయం పూర్ణాహుతి, శ్రీ సీతారామచంద్రుల అభిషేకం, అనంతరం సీతారామ కల్యాణం, అన్నదాన కార్యక్రమం, సాయంత్రం శ్రీ లక్ష్మీ నర్సింహ్మా స్వామివారి కల్యాణం, శివపార్వతీ కల్యాణం, వెంకటేశ్వర స్వామివారి కల్యాణాలు జరుగుతాయన్నారు. ఈ బ్రహ్మోత్సవాలు యాదగిరి గుట్ట లక్ష్మీ నర్సింహ్మా స్వామి ఆలయ వేద పండితులు, అర్చకులు చలమాచారి బృందం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వివరించారు.

# లేమూరు పాఠశాలలో ఐమాస్ట్ లైట్స్ ఏర్పాటు



కందుకూరు,మేజర్ న్యూస్ (మార్చి 31): పాఠశాలలో విద్యార్థులు రాత్రివేళలలో చదవుకోడవడానికి క్రీడలు ఆడకోవడానికి హైమాస్ట్ లైట్లు ఎంతో దోహదం చేస్తాయి. సోమవారం కందుకూరు మండలం లేమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చొరవతో 4 లక్షలతో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మూల హన్మంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో నాయకులతో కలిసి నాలుగు ఐమాస్ట్ లైట్స్‌నుప్రారంభించారు. కార్యక్రమంలో మూల ఇంద్రారెడ్డి, ఎండి రహీమ్, ఎండి అఖిల్ అహ్మద్, కాశంషెట్టి బవంత్,గోల్కొండ సుధాకర్,గూడూరు మధుకర్‌రెడ్డి, ఎడ్ల రవీందర్,పి.వెంకట్‌రెడ్డి, వెంకటేష్, బండ నవీన్, ప్రవీణ్, సాయికృష్ణ, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పటిష్టానికి కృషి చేయాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కార్తిక్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 31): కలిసికట్టుగా పార్టీ పటిష్టానికి కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పి.కార్తిక్ రెడ్డి అన్నారు. సోమవారం కందుకూరు మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి, మేలక శ్రీనివాస్‌రెడ్డిలు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కార్తిక్‌రెడ్డి మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో మనవేనని, గులాబి శ్రేణులు వ్యూహాత్మకంగా మందుకు సాగలని సూచించినట్లు రేవంత్‌రెడ్డి తెలిపారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు



ఈద్గాలో సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు

కొడంగల్, మార్చి 31 (మేజర్ న్యూస్): రంజాన్ (ఈద్–ఉల్–ఫితర్) వేడుకలను కొడంగల్ పట్టణం తో పాటు వివిధ గ్రామాల్లో ముస్లిం సోదరులు సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. కొడం గల్ పట్టణంలోని జామే మస్జీద్ నుంచి ముస్లిం సోదరులు ర్యాలీగా బయ లుదేరి స్థానిక ఈద్గాలో సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. రంజాన్ పండగ విశిష్టతను ముస్లిం మత పెద్దలు వివరించారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు 'ఈద్ ముబారక్' అంటూ ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకు న్నారు. ఈ సందర్భంగా పలువురు మైనారిటీ నాయకులు మాట్లాడతూ ప్రేమ, సోదరభావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినం అన్నారు.



ముస్లిం సోదరులతో రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి

**ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రమేశ్‌రెడ్డి తదితరులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామీనా తాండా వాసులు ఉన్నత ఉద్యోగాలు పొందడం

**గర్వకారణం, యస్.ఐ సురేశ్, నాయకులు యు.రవిందర్.**




సన్మానిస్తున్న యస్ఐ,గ్రామస్తులు

మర్పల్లి మేజర్‌న్యూస్ (మర్చి31)పట్టుదల ,కృషి,ధీక్ష ఉంటే ఎంతటి అసాధ్యమైనా సుసాధ్యం చెయ్యవచ్చుననీ పట్టుదల ఉంటే కాగలడు మరో బ్రహ్మ అని ఓ పీనీ గేయరచిత అన్నట్లు మారుమూల గ్రామీణా గిరిజన పుత్రులు ఇద్దరు అన్నదమ్ములు ఉన్నతఉద్యోగాలు పొందడం గర్వించ దగ్గ విషయమనీ మర్పల్లి యస్.ఐ సురేశ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాద్యాక్షులు ఉప్పరి రవిందర్‌లు పర్కోన్నారు. మర్పల్లి మండలంలోని గుర్రం గట్టు తాండాకు చెందిన పాండునాయక్ వారిదర్మపత్నీలకు చెందినఅండర్‌సింగ్,జైసింగ్‌లు ఒకరు, కానిస్టెబుల్‌గా ఎంపిక కాగామరోకరు సెంట్రల్ ఎక్షైజ్ సబ్–ఇస్స్‌పెక్టర్‌గా ఎంపిక కావడంపై బూచన్‌పల్లి, తాండావాసులు రవిందర్,సంతొష్, వెంకట్‌రాం రెడ్డి, బలవంత్‌రెడ్డి, రాఘవేందర్,నిఖిల్‌రెడ్డీలుఆ యువకులను సన్మానించారు. ఈసందర్భంగా యస్.ఐ సురేవ్,రవిందర్‌లు మాట్లాడుతూ నేటడు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి పట్లుదల కృషితో చదివితే ఎంతటి ఉన్నత పదవులనైనాపొంద వచ్చుననీ ఈ ఇద్దరు యువకులను ఆదర్శంగా తీసుకోవాలనీ వారు సూచించారు.అవసరమైతే తప్పా సెల్ ఫోన్లకు దూరంగా ఉండడమే అభివృద్ధి కి ఓ మెట్టనీ వారు తెలిపారు అభివృద్ధి చెందిన దేశాలైనా ఫ్రాన్స్ కెనడా,స్వీడాన్, అమెరికా మొదలగుదేశాలలో 16,18 సంవత్సరాల వరకు సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచడం వలన వారుఅనుకున్న పదవులను పొందుతారనేది జగమెరిగిన సత్యమనీ వారు తెలిపారు.ఇక ఇక్కడ మన ప్రాంతంతో చిన్న ప్లిలకు ఫోన్‌ఇచ్చి తర్వాత అన్నం తినపెడుతూ తమ పిల్లలను వైపు తమ తల్లీ దండ్రులే చెడు వ్యసనాలకు దారి చూపిస్తూన్నారనేది కొందరి అభిప్రాయం నేడు గ్రామీనా ప్రాంత గిరిజన సోదకులు అభినందింబ పడడం గర్వకారనమనీ వారు కొనియాడరు. ఇప్పటి వరకు తెలిసినంత వరకు సెంట్రల్ ఎక్షైజ్ ఇన్స్‌పెక్టర్‌గా పదవి పొందడం ఇతడే మొదటి వ్యక్తి అయి ఉండవచ్చుననీ వారు అన్నారు.పిల్లల భవిష్యత్తుకు ఒకింత తల్లీ తండ్రులవుతున్నారనీ కొంత తమ పిల్లల పైన దృష్టి పెట్లానీ వారు సూచించారు.ఈ కార్యక్రమంలో పదవులు పొందిన వారు మట్లాడుతూ తమ తండ్రీ తమకు ఎంతో మేలు చేశాడనీ ఆయనకు మేయు తమ జీవితాంతం ఋణపడి ఉంటామనీ చదుఉనే యువతకు తము గైడ్‌లైన్స్ ఇస్తూ అవసరమైనా పోటీపరీక్షలకు అవసరమైనా పుస్తకాలు సమకూరుస్తామనీ వారు తెలిపారు.

# కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటాం



ఆర్థిక సహాయం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 31):

కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటామని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, బ్లాక్ బి అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని సాల్వీడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త చెంచు హనుమయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి భీంరెడ్డి రూ. 5వేలు, భరత్ కుమార్ రూ. 5వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆపత్కాలంలో ఉన్న పేద కుటుంబాలకు అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, స్థానిక అధ్యక్షులు హనుమంతు, మాజీ సర్పంచ్ బాలయ్య, డీలర్ లక్ష్మయ్య, నాయకులు లాలు, శ్రీనివాస్, హనుమంతు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐనాపూర్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు

దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 31): రంజాన్ పండుగ సందర్భంగా దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరుల ప్రార్థనల అనంతరం సమాజ సేవకులు భాస్కర్ గౌడ్, ముస్లిం సోదరులను కలసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కబ్రస్తాన్ వద్ద బోరు వేయడానికి గతంలో ప్రజా సేవకులు భాస్కర్ గౌడ్ 50వేల రూపాయలు ఇస్తానని ఒప్పుకున్నారు. గతంలో 10,000 రూపాయలు మిగతా 40వేల రూపాయలు సొంత నిధులను ముస్లిం మత పెద్దలకు అందజేశారు. అనంతరం సమాజ సేవకుడు భాస్కర్ గౌడ్, దోమ మండల కేంద్రంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని, కలిసి ఐనాపూర్ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి రావాలని మైనార్టీ సోదరులు అల్లాని వేడుకోవాలని తెలిపినట్లు అన్నారు. రంజాన్ పండుగ మత సామరస్యానికి సర్వ మానవ సమానత్వానికి కరుణకు ప్రాతిక అని అన్నారు. అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలకు ప్రపంచ మానవులకి సకల శుభాలు కలగాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. మనిషిలోని



చెడు భావాలను, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నల్ల సాయిలు, రవికుమార్ గౌడ్, సుభాన్, మైనార్టీ సోదరులు జహంగీర్, సర్దార్, ఖదీర్, రహుప్, రహీం, జమిల్, ఖయ్యూమ్, యూసుఫ్, షాహిద్, సత్తార్ పాష, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు



ముస్లిం సోదరులతో మాజీ సర్పంచ్ బీ.పకీరప్ప తదితరులు

కొడంగల్, మార్చి 31 (మేజర్‌న్యూస్): మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండగను ముస్లిం సోదరులు సోమవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. కొడంగల్ మండలంలోని హస్నాబాద్ గ్రామంలో మాజీ సర్పంచ్ బీ.పకీరప్ప ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లింలు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమని కొనియాడారు. స్నేహం, కరుణ, క్షమ, క్రమశిక్షణ, దయాగుణాలకు ప్రతీకగా నిలిచే రంజాన్ పర్వదినం మానవళిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దబడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సన్‌గౌడ్, రాములు, దత్తు, భీములు, ఆనంద్, రాములు, సంజీవ్, అంజి, సాయిలు, ముఖ్తార్, హమీద్, మక్సూద్, ఖాజమీయ, అబ్బాస్, వెంకటేశ్, భీమేశ్, మహిపాల్‌రెడ్డి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు :జడ్పీ మాజీ వైస్ చైర్మన్



ముస్లిం సోదరులతో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ యం.కృష్ణ

కొడంగల్, మార్చి 31 (మేజర్ న్యూస్): రంజాన్ పర్వదినం సందర్భంగా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ యం.కృష్ణ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం కొడంగల్ మండలంలోని హస్నాబాద్ గ్రామంలో ముస్లిం సోదరులు రంజాన్ పండగను ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను కలిసిన ఆయన ఆలింగనం చేసుకొని 'ఈద్ ముబారక్' అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకతీతంగా ప్రతీ ఒక్కరూ పండగలను సోదరభావంతో జరుపుకోవాలన్నారు.

# పెద్దేముల్ మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు

- ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లీం సోదరులు



పెద్దేముల్ ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లీం సోదరులు

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 31): పెద్దేముల్ మండలంలోని మంబాపూర్, పెద్దేముల్, మారేపల్లి, తట్టెపల్లి, ఇందూరు . అడ్కిచెర్ల, కందనెల్లి, జనగాం, గాజీపూర్‌తో పాటు పలు గ్రామాలల్లో సోమవారం ముస్లీం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అదివారం సాయంత్రం నెల వంక కనిపించడంతో 30 రోజుల పాటు ఉపవాస దీక్షతో ఉన్న ముస్లీం సోదరులు సోమవారం దీక్షలను విరమింప చేశారు. ఉదయం 9 గంటలకు ఈద్గాల వద్ద ముస్తాబై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈనంతరం ఒకరి కోకరు పండుగ శుభకాంక్షలు తెలియచేశారు. కుల మతాలకు అతీతంగా అందరిని ఒక్కచోటుకు చేర్చేది రంజాన్ పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గోన్నారు.



పండుగ విశయాన్ని మాట్లాడుతున్న ముస్లీం పెద్దలు

## బిఆర్ఎస్ నాయకుడు ఖలీల్‌కు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ శ్రేణులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 31) ఆమనగల్లు మున్సిపాలిటీ కి చెందిన బిఆర్ఎస్ నాయకుడు సయ్యద్ ఖలీల్‌కు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ లు రంజాన్ పర్వదిన వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఖలీల్ స్వగృహానికి చేరుకొని ఆయన ఇచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, బిఆర్ఎస్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, దశరథ్ నాయక్, విజితా రెడ్డి. పరమేష్, లచ్చిరాం నాయక్, జోగు వీరయ్య, రమేష్ నాయక్, శ్రీను, రమేష్, సైదులు, సతీష్, భాస్కర్, సుభాష్, చందు, నాగిళ్ల జగన్ తదితరులు ఉన్నారు.

### అగ్నికి ఆహుతైన చైత్ర మెస్‌ను

## పరిశీలించిన గోలి శ్రీనివాస్ రెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చి 31) ఆమనగల్లుమున్సిపాలిటీ పరిధిలోని విటాయిపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయిన చైత్రమెస్ ను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైత్రమెస్ యజమానితో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు.తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులు చేపట్టండి

- మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందించిన రిలయన్స్ కాలనీ ప్రజలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 31):జల్ పల్లి మున్సిపాలిటీ రిలయన్స్ కాలనీ, బృందావన్ కాలనీలో అభివృద్ధి పనులు చేపట్టాలని స్థానిక నాయకులు షేర్ సింగ్ యోగి, కాలనీ ప్రజలతో కలిసి మున్సిపల్ కమిషనర్ ను కోరారు. ఈ మేరకు సోమవారం జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్‌ను కలసి వినతి పత్రం అందించారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు లేక అనేక అవస్థలు పడుతున్నామని, అభివృద్ధి చేపట్టాలని షేర్ సింగ్ యోగి, కాలనీ ప్రజలు, కమిషనర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ స్పందిస్తూ. రిలయన్స్ కాలనీ, బృందావని కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు అభివృద్ధి చెందాలంటే, కాలనీ ప్రజలు సక్రమంగా ఇంటి పన్నులు కట్టాలని తెలిపారు. సకాలంలో ఇంటి పన్నులు చెల్లిస్తే అక్కడ నెలకొన్న సమస్యలపై వెంటనే చర్యలు చేపడతామన్నారు. ఆస్తి పన్నులు చెల్లించడం ద్వారా అభివృద్ధి పనులకు సహకారం అందించడం జరుగుతుందని కాలనీ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సతీష్, సంజు, సుధాకర్, గోవింద్, చంద్రకాంత్, సంతోష్, మహదేవ్, రిలయన్స్, బృందావన కాలనీ ప్రజలు పాల్గొన్నారు.




# ఘనంగా రంజాన్ వేడుకలు

- ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు
- శుభాకాంక్షలు తెలిమజేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 31): షాద్‌నగర్ పట్టణంలో రంజాన్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం మతపెద్దలు పట్టణంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని మైనారిటీ సోదరులు భారీ సంఖ్యలో హాజరై ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం మైనారిటీ సోదరులు ఆయా మసీదులకు వెల్లి ప్రార్థన నిర్వహించారు. రంజాన్ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నాగర్ కంట నవీన్‌కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, భీష్వ కిష్టయ్య ఈద్గా వద్దకు చేరుకుని ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలన్నారు. మైనారిటీ సోదరులు జరుపుకుంటున్న రంజాన్ వేడుకల నేపథ్యంలో ఇతర మతాలకు చెందిన వారు కూడా అక్కడకు చేరుకుని వారికి ప్రేమతో శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషకరమైన విషయం అన్నారు.









# ఏప్రిల్ 26న చలో నాగర్ కర్నూల్ గోడ పత్రిక ఆవిష్కరణ



మహనీయులు జాతరా గోడ పత్రికను విడుదల చేస్తున్న బిఎస్పీ నాయకులు

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 31) : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో మహనీయుల జాతరను కల్వకుర్తి బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో ఏప్రిల్ 26న నిర్వహించనున్న మహనీయుల జాతర గోడ పత్రికను అంబేద్కర్ చౌరస్తాలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న మాట్లాడుతూ నూటికి 93 శాతంగా ఉన్న బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా మహనీయుల జాతర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్న రిజర్వేషన్ నియోజకవర్గాల్లో తప్ప, జనరల్ నియోజకవర్గాల్లో బహుజనులకు ప్రాతినిధ్యం పెద్దగా లేదనీ విమర్శించారు. ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ సీట్లతో పాటు రాష్ట్రంలో ముఖ్యమంత్రి, దేశంలో ప్రధానమంత్రి పీఠంపై బహుజనులు కూర్చుంటేనే బహుజనులకు అవసరమైన చట్టాలు, కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో అవసరమైనన్ని నిధులు వస్తాయని పేర్కొన్నారు. అధికారం ఆధిపత్య వర్గాల చేతుల్లో ఉన్నన్ని రోజులు బహుజనులు స్కీంల కోసమే వేచి చూడాలని అన్నారు. ఆధిపత్య వర్గాల నాయకులు ఏమో స్కాంలు చేస్తూ, అధికార మార్పిడి చేసుకుంటూ ఉంటారని దుయ్యబట్టారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ఓట్లు మావి సీట్లు మీవా అన్న నినాదంతో బహుజనులు పాలకులు అయ్యారని అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో బిఎస్పీ ఉద్యమిస్తుందని అన్నారు. మహనీయుల జాతర సభకు బిఎస్పీ ఎంపీ, నేషనల్ కోఆర్డినేటర్ రాంజీ గౌతమ్ ముఖ్య అతిథిగా విచ్చేస్తారని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 26న జరిగే మహనీయుల జాతరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రకుల పేదలు పెద్ద ఎత్తున్న హాజరై విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ వర్కాల ధనుంజయ్, జిల్లా ఇంచార్జ్ పృథ్వీరాజ్, జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ హర్ష ముదిరాజ్, అంబేద్కర్ జాతర ఫౌండర్ సుధాకర్, అసెంబ్లీ ఇంచార్జ్‌లు ఎట్టి ఆంజనేయులు, రమేష్, కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు ధన్నారం బాలు, ఉపాధ్యక్షులు ప్రవీణ్, కోశాధికారి గురిగిళ్ళ మహేష్. నాగర్ కర్నూల్ అసెంబ్లీ అధ్యక్షులు కళ్యాణ్, ప్రధాన కార్యదర్శి మడుపు నాగేష్, కోశాధికారి భాస్కర్, కల్వకుర్తి సోషల్ మీడియా ఇంచార్జ్ నర్సింహ్మా పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఈదుల్ ఫితర్ ప్రార్థనలు



ఈద్గావద్ద ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లీం, మైనార్టీలు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 31): కడ్తాల్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు సోమవారం ఈదుల్ ఫితర్ ప్రార్థనలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఈద్గా వద్ద మౌలానా జహిరుద్దీన్ ఆధ్వర్యంలో రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈదుల్ ఫితర్ ప్రార్థనల సందర్భంగా నమాజ్ కు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. చలువ పందిళ్ళు తో పాటు త్రాగు నీటి సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలతో విరాజిల్లాలని అల్లాను ప్రార్థించారు. ఈ కార్యక్రమానికి సి.ఐ శివప్రసాద్, ఎస్.ఐ వరప్రసాద్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, పీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మాముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, చేగూరి వెంకటేష్, బిచ్యా నాయక్, రామకృష్ణ, ఎర్రోళ్ల రాఘవేందర్, బిక్య నాయక్, సత్యం, రాజేష్, రామచంద్రయ్య, బాను కిరణ్, మాధవులు తదితరులు ఈద్గా వద్ద కు చేరుకొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మసీదు కమిటీ ఆధ్వర్యంలో నాయకులు , అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మసీదు కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్, ఉపాధ్యక్షులు జావిద్, నాయకులు లాయక్ అలి జహంగీర్ అలి, జహంగీర్ బాబా, ఇర్షద్, అబ్దుల్ వహాబ్, గౌస్ , మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీంలకు అత్యంత పవిత్రమైన పండగా రంజాన్

- పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



నారపల్లిలోని అక్రమ్ అలీ నివాసంలో మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 31) :
మత సారమస్యాలకు ప్రతీకగా ముస్లీంలు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండగా రంజాన్ పండగా అన్ని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లిలో రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డితో కలసి ఈద్గాలోని ముస్లిం ప్రత్యేక ప్రార్ధణలో పాల్గొని



జిలాని నివాసంలో మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తదితరులు.

ముస్లీంలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవ్రిత రంజాన్ సందర్భంగా ముస్లీం సోదరులు నెల రోజులు ఎంతో నిష్టతో ఉపవాసం పాటిస్తారన్నారు. రంజాన్ పర్వదినం లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. పవిత్రమైన రంజాన్ సోదరభావం సమానత్వం సమైక్యత స్ఫూర్తి నింపాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో–ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అక్రమ్ అలీ, నాయకులు బద్దం జగన్ మెహన్ రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, జిలాని, మహేష్, నాసిర్, నల్లవెల్లి మురళి ముదిరాజ్, ఉసికె రాఘవేందర్ రెడ్డి, సంతోష్ నాయక్, శ్రీధర్, కొమ్ముల ప్రశాంత్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రతాప్ సింగారం గుబ్బరి గుట్ట మైసమ్మ, ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవం ప్రత్యేక పూజలు



హోమంలో కూర్చున మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి దంపతులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 31) : పోచారం మున్సిపాలిటీ పరిధి ప్రతాప్ సింగారంలోని శ్రీశ్రీ గుబ్బరి గుట్ట మైసమ్మ, ఎల్లమ్మ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి చంద్రకళ దంపతులు హోమంలో కూర్చొని వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు జరిపారు. ఈ మేరకు అమ్మవార్లను తెలంగాణ రాష్ట్ర పోల్యూషన్ బోర్డ్ సభ్యులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి దిప్తి దంపతులు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు టోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దర్గ దయాకర్ రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె రాజేష్, పోచారం మున్సిపాలిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, బాషగల్ల సంజయ్ గౌడ్, బద్దం కుమార్, చంద్రమౌళి, ప్రభాకర్ గౌడ్, మోహన్ రెడ్డి, పిర్జాదీగూడ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# రంజాన్ పవిత్రమైన పండుగ

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్
- శామీర్‌పేటలో ఘనంగా రంజాన్ వేడుకలు



రంజాన్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు


శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 31)ః రంజాన్ ముస్లిం సోదరులకు పవిత్రమైన పండుగ అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. సోమవారం తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు ముజీబ్, సేవాదళ్ అధ్యక్షుడు మహమ్మద్ షఫీ ఉద్దీన్ ఆధ్వర్యంలో తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని శామీర్‌పేటలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, శామీర్‌పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ గౌడ్, మాజీ సర్పంచులు బత్తుల కిషోర్ యాదవ్, కంఠం కృష్ణారెడ్డి, కట్ట మైసమ్మ ఆలయ చైర్మన్ మహేందర్ యాదవ్, నేమూరి విష్ణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా రంజాన్ వేడుకలు



కుల్కచర్ల గ్రామంలో ప్రత్యేక ప్రార్ధనలు చేస్తున్న ముస్లింలు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 31)ః నెల రోజుల పాటు ఉపవాస దీక్షల అనంతరం కుల్కచర్ల మండల కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో ముస్లిం లు ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగను సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఉదయం వివిధ గ్రామీణ ప్రాంతాల్లో ముస్లింలు సామూహిక ప్రార్ధనలు చేసి ఒకరికొకరు ఈద్ ముబారక్ తెలుపుకొన్నారు. ముఖ్యంగా మండల పరిధిలో ని ముజాహిద్ పూర్, కుల్కచర్ల, బండవెలికిచర్ల, పుట్టాపహాడ్ తదితర గ్రామాలలో ఉదయం 8గంటలకు నిర్వ హించిన సామూహిక ప్రార్ధనల చేశారు. ఉదయం 11.30 నుంచి 12గంటల మధ్యే రోడ్లపై ఈద్ ముబారక్ చెప్పుకోవటం కన్పించింది. ముస్లింలు తమ బంధువులు, మిత్రులకు ఈద్ ముబారక్ చెబుతూ రంజాన్ సాంప్రదాయక వంటకమైన షిర్ కురుమ పంపిణీ చేశారు. మండలంలోని పలు రాజకీయ ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలియజేశారు.



ముజాహిద్ పూర్ గ్రామంలో రంజాన్ వేడుకలు

## రంజాన్ మత సామరస్యానికి ప్రతీక

- కమిషనర్ జి. వెంకట గోపాల్



రంజాన్ వేడుకల్లో పాల్గొన్న కమిషనర్ వెంకట గోపాల్

శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 31)ః రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక అని తూముకుంట మున్సిపల్ కమిషనర్ జి. వెంకట గోపాల్ అన్నారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో ముస్లిం సోదరులు నిర్వహించిన వేడుకల్లో పాల్గొని, ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## గిరిజన తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి




సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 31)ః గిరిజన తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని బిందెమ్ గడ్డ తండాలో ఎన్ఆర్ఈజీఎస్ రూ.5 లక్షల ద్వారా సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక మారుమూల ప్రాంతానికి రవాణా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్ పార్టీ నాయకులు శంకర్ నాయక్, శ్రీనివాస్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దోమలో రంజాన్ శుభాకాంక్షలు :మాజీ ఎమ్మెల్యే కొప్పుల

దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 31)ః
రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి దోమ మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు మాజీ ఎమ్మెల్యే ను మజీద్‌లో శిర్కుర్మావిందులో పాల్గొనాలని ఆహ్వానించారు. మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి మాజీ జడ్పీటీసీ ఎంపీపీ లక్ష్మయ్య రాజగోపాల్ చారి పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్,కో ఆప్షన్ సభ్యులు ఖాజా పాషా, సదర్ జిలాని పరిగి నాయకులు అశోక్,సురేందర్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆంజనేయులు, భాస్కర్, శ్రీనివాస్,నరేందర్ రెడ్డి, బోయిని బుచ్చయ్య ముస్లిం పెద్దలతో కలిసి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి,రంజాన్ ఉత్సవాళ్ళో పాల్గొన్నారు.



రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్ తదితరులు

కొడంగల్, మార్చి 31 (మేజర్ న్యూస్):
రంజాన్ పర్వదినం సందర్భంగా మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మున్సిపల్ మాజీ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, వినోద్‌కుమార్, రాజేందర్‌రెడ్డి, టీ.సాయిలు, పకీరప్ప, జనార్ధన్ తదితరులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం కొడంగల్ మండలంలోని పర్సాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ సయ్యద్ అంజద్ నివాసంలో షీర్ కుర్మా విందు ఏర్పాటు చేశారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులను కలిసి ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు.

(కొడంగల్, మేజర్ న్యూస్) :

# బీఆర్ఎస్‌కు షాక్

## బీజేపీలోకి ఏళ్ళ తిరుపతిరెడ్డి, ఏళ్ళ వరప్రసాద్ రెడ్డి


బిజెపి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 31)ః శామీర్‌పేట మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏళ్ళ తిరుపతిరెడ్డి, ఆయన తనయుడు ఏళ్ళ వరప్రసాద్ రెడ్డి (సెయింట్ మేరీ సెంట్రల్ స్కూల్ డైరెక్టర్) సోమవారం ఉదయం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ... బీజేపీలో చేరిన ఏళ్ళ తిరుపతిరెడ్డి, వరప్రసాద్ రెడ్డి లకి పార్టీలో తగిన గౌరవం కల్పిస్తామని, మేడ్చల్ జిల్లాలో బీజేపీ బలపడేందుకు వీరి అనుభవం ఎంతో సహాయపడుతుందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఏళ్ళ తిరుపతిరెడ్డి, వరప్రసాద్ రెడ్డిలు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో ఎంపీ ఈటల రాజేందర్ నాయకత్వంలో, మేడ్చల్ జిల్లా రూరల్ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ సమక్షంలో, పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తామని, పట్టుదలతో పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ళ విక్రం రెడ్డి, శామీర్‌పేట మండల అధ్యక్షుడు కొరివి కృష్ణ, మాజీ బీజేపీ అధ్యక్షులు యాదగిరి, సీనియర్ నాయకులు భావనాసి శ్రీనివాస్, దండగుల మైసయ్య, ఆల రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్, మాజీ వార్డు సభ్యులు అశోక్, శ్రీధర్, పవన్ గౌడ్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బోయిన శివ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ

- 5.28 లక్షల రేషన్ కార్డుదారులకు ప్రయోజనం
- దొడ్డు బియ్యం దుర్వినియోగానికి చెక్
- నాణ్యమైన బియ్యం సరఫరా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మార్చి 30)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయడానికి సిద్ధమైంది. నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డు హోల్డర్లకు ఉచితంగా సన్న బియ్యం అందించనుంది. ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం స్థానంలో, ప్రజలకు మరింత మెరుగైన నాణ్యత కలిగిన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

**మేడ్చల్ జిల్లాలో పంపిణీకి 10,761.607 మెట్రిక్ టన్నుల బియ్యం సిద్ధం**

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో మొత్తం 5,28,881 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. బాలానగర్, ఉప్పల్, దుండిగల్, బాచుపల్లి, ఘట్‌కేసర్, కాప్రా, కీసర, మేడ్చల్, మేడిపల్లి, మూడు చింతలపల్లి, శామీర్‌పేట్ మండలాల్లో మొత్తం 10,761.607 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేశారు. అంత్యోదయ ఆహార భద్రతా కార్డుదారులకు 35 కిలోల చొప్పున, అన్న పూర్ణ కార్డు హోల్డర్లకు 10 కిలోల చొప్పున ఉచిత బియ్యం అందించనున్నారు.

**దొడ్డు బియ్యం దుర్వినియోగంపై ప్రభుత్వం దృష్టి**

ఇప్పటివరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసిన దొడ్డు బియ్యం వినియోగం సరైన విధంగా జరగకపోవడం వల్ల, చాలా మంది



దళారులకు విక్రయించడం లేదా ఇతర అవసరాలకు మళ్లించడం జరిగిందని ప్రభుత్వం గుర్తించింది. ఈ సమస్యను అధిగమించేందుకు, నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేయాలని నిర్ణయం తీసుకుంది.

**ఒకే దేశం – ఒకే రేషన్ కార్డు విధానం**

మేడ్చల్ జిల్లాలో ఉపాధి కోసం వలస వచ్చిన ఇతర రాష్ట్రాల ప్రజలు కూడా తమ రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పొందవచ్చు. గుజరాత్, ఉత్తర ప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక తదితర రాష్ట్రాల ప్రజలు తమ కార్డులను ఉపయోగించుకొని స్థానిక రేషన్ దుకాణాల నుంచి బియ్యం పొందే వెసులుబాటు కల్పించారు. ఈ విధానం వలసదారులకు ఎంతో సహాయపడనుంది.

**సర్వం సిద్ధం: సుగుణ బాయి, జిల్లా ఇన్‌చార్జి సివిల్ సప్లై అధికారి**

మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీకి ఏర్పాట్లు పూర్తయ్యాయి. కార్డుదారులకు సరిపడా బియ్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, రేషన్ డీలర్లకు తగిన మార్గదర్శకాలు ఇచ్చామని సివిల్ సప్లై అధికారులు తెలిపారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా పౌర సరఫరా శాఖ ప్రత్యేకంగా ఈ–పాస్ మిషన్ ద్వారా నియంత్రణ ఏర్పాట్లు చేసింది.

## పండగ పూట కొండెక్కిన చికెన్ ధర

- 150 నుండి 300రూ.కిలో
- బర్డ్‌ఫ్లూతో నిన్న వెలవెల. ●పండగతో ధర కొండపైకి.



మర్పల్లి మేజర్‌న్యూస్ (మార్చి31)బర్డ్ ఫ్లూతో నిన్న మొన్నటి వరకు చికెన్ దుకాన దారులు ఈగలు కొడుతూ వెల వెల పోయి నష్టాల్లో ఉన్నామంటూ దివాల దీసిన చికెన్‌దుకాణా దారులు నేడు రంజాన్ పండుగ రావడంతో 150 నుండి 300 వరకు ధర పెంచుతూ వినియేగదారులతో గొడవలకు దిగిన సంఘటనలు ఎన్నో.మర్పల్లి మండలంలో గత కొన్ని నెలల నుండి బర్డ్‌ఫ్లూ భయంతో చికెన్ ప్రియులకనీసం చికెన్ కాదుకదా గుడ్డూ కూడా ముట్టనీ పరిస్థితి దాపురించింది దానితోచికెన్ దుకాణా దారులు ఈగలు కొడుతూ కిలో అర కిలో అమ్ము కునే పరిస్థితిరావడంతో నష్టాలను చవి చూశినట్లు కొందరు పేర్కోన్నారు.అది అలా ఉంచితే బర్డ్‌ఫ్లూ పొయినట్లు కాని దాని వలన ప్రమాదం కాని ఎవ్వరువివరణ ఇవ్వక పోయిన పండుగ రావడంతో మేక మాంసం మరింత ధర పలుకడంతో దిక్కుతోచక చికెన్ కొందామనీ వెళ్ళిన చికెన్ ప్రియులకు ఏకాంతంగారెండిం తలుగా ధర పెంచడంతో వినియేగదారులు ముకున వేలేసుకున్నారు.నిన్న150 నేడు 300 ధర ఎట్లా పెరుగుతుందనీ కొందరు చికెన్ వినియేగ స్తులుదుకాణా దారులతో గొడవలకు సైతం దిగినట్లు తెలిసింది.ఈలాంటి వారిపై లైసెన్సులు జారి చేసే అధికారులు కొంత నిబందనలు పెడుతే బాగుంటుందనీ కొందరు పేర్కోంటున్నారు. అప్పటి కప్పుడు స్వంత నిర్ణయాలు తీసుకునే వ్యాపారస్థులు ఎవ్వరైనా అధికారులు వారి వారి లైసెన్సులు రద్దు చేయాలనీ కొందరు పర్కోంటున్నారు.ఏలాంటి వ్యాపారస్తులకైనా ఈ నిబందనలు జారి చేయాలంటూకొందరు పేర్కోనడం గమనార్హం.

## ఖబర్దార్ బీఆర్ఎస్ నాయకులారా..!

- కలుషితం అంటూ తాగునీటితో రాజకీయం చేయడం దుర్మార్గం
- నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లక్ష్మీబాయి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 31): కలుషితమైన నీటి పేరుతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారని, ఇది సిగ్గు చేటని నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లక్ష్మీబాయి అన్నారు. బీఆర్ఎస్ నాయకులారా ఖబర్దార్ అంటూ ఆమె విరుచుకుపడ్డారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.. ఇండస్ వ్యాలీ కాలనీ బోర్ నీటిని హిమాయత్‌సాగర్ తాగునీటిని కలుషితమంటూ రాజకీయం చేయడం తగదన్నారు. కాంగ్రెస్ పార్టీపై బీజేఎంపీ బీఆర్ఎస్ అధ్యక్షులు అసత్య ప్రచారాలను చేయడం మానుకోవాలన్నారు. రాజకీయాల కోసం ప్రజలకు వాస్తవాలు చెప్పకుండా అబద్ధాలు చెప్పడం సరికాదన్నారు. జలమండలి అధికారులు హిమాయత్‌సాగర్ ప్రాజెక్టు నుంచి వచ్చే నీటిని పరీక్షలు చేసి ప్రజలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయ ఇమేజ్ కోసం బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న డ్రామాలను ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కలుషిత నీటి పేరుతో ఆరోపణలు చేస్తున్నారని, ఆ పార్టీకి ఇది సబబు కాదన్నారు. బీఆర్ఎస్ నాయకులు అబద్ధాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారని, తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులారా ఖబర్దార్ అంటూ మండిపడ్డారు. ప్రజలు అసత్య ఆరోపణలు నమ్మవద్దని కోరారు. ఇలాంటి ఆరోపణలను పార్టీ నాయకులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

## యువత క్రీడల్లో రాణించాలి

- కాంగ్రెస్ యువ నాయకులు దండేట్కర్ మహేందర్ జీ
- యువకులకు ఉచితంగా వాలీ బాల్ కిట్టు అందజేత


క్రీడాకారులకు వాలీ బాల్ కిట్టును అందజేస్తున్న మహేందర్‌జీ

మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 31) :
విద్యతో పాటు యువత క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ యువ నాయకులు దండేట్కర్ మహేందర్ జీ అన్నారు. సోమవారం మండలంలోని లోయపల్లి, సలిగుట్ట తండా యువకులకు తన స్వంత ఖర్చుతో రూ. 9 వేలు విలువ గల వాలీ బాల్ కిట్టును అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్‌జీ మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందన్నారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అద్యక్షుడు శివశంకర్, సీనియర్ నాయకులు రామచంద్రి, చెరుకు జంగయ్య, భూపాల్, అమరేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు నవీన్, వెంకటేష్, బాలు,కృష్ణ, గణేష్, వంశీ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పర్వదినం....



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 31)ః రంజాన్ పర్వదినం సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని పుప్పాలగూడ మజీద్‌లో ముస్లిం సోదరులు నమాజ్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.డి. బషీర్, ఈమామ్ రహీమ్, నూర్ ఫయాజ్, మక్బుల్, ఉస్మాన్, జాని, అబ్దులా తదితరులు పాల్గొన్నారు.

## సిఐని సన్మానించిన ముస్లీం సోదరులు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి31): రంజాన్ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో సిఐ వెంకటేశ్వర్లను జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎంఎ సమీర్ ముస్లీం సోదరులతో కలసి శాలువాతో సత్కరించారు.

## అందేల శ్రీరాములకు ఉగాది శుభాకాంక్షలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 31):ఉగాది కొత్త సంవత్సరం పురస్కరించు కొని జల్ పల్లి బీజేవైఎం యువ నాయకులు వీరబత్తిని రాజేందర్, స్థానిక నాయకులతో కలిసి సోమవారం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందేలా శ్రీరాములు యాదవ్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, చాలువాతో సన్మానించి, ఉగాది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బిజెపి నాయకులు వడ్ల ప్రభాకర్ చారి, కే వెంకటేష్, జి శ్రీనివాస్, ఎం చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు
- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

పూడూర్ మేజర్ న్యూస్ (మార్చి 31): అల్లాహ్ అనుగ్రహంతో ముస్లింల జీవితాలలో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. గంగా-జమునా తెహజీబ్ కు తెలంగాణ ప్రతీక అని కొనియాడారు రంజాన్ నుంచి ప్రతి ఒక్కరి జీవితాలలో సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అల్లాహ్ ను కోరినట్లు తెలిపారు. రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలలో అల్లాహ్ ఆశీస్సులు అందరిపై ఉంటాయని అన్నారు పేద ప్రజలకు చేసే దాన ధర్మాలు (జకాత్) ఆదర్శమని అన్నారు. ఈ దేశంలో హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో



జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు అజీమ్ పటేల్, విస్డం స్కూల్ కరస్పాండెంట్ గౌస్ పటేల్, డిసిసి ప్రధాన కార్యదర్శిలు పెంటయ్య, శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేందర్, జిల్లా జనరల్ సెక్రెటరీ సుభాష్, మహిళా నాయకురాలు బాలమని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొంపల్లిలో రంజాన్ వేడుకలు : 'వక్ఫ్' నిరసనలు



దోమ, మేజర్న్యూస్ (మార్చి 31): పవిత్ర రంజాన్ పర్వదినాన్ని దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు వక్ఫ్ సవరణ బిల్లు 2024 కి వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనలో భాగంగా బొంపల్లి ఈద్గా దగ్గర నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. మతసామరస్యం వర్ధిల్లాలని, వక్స్ సవరణ బిల్లు 2024ని వ్యతిరేకించాలని, పాలస్తీనాలో గాజాపై యుద్ధాన్ని ఆపాలని నినాదాలు చేశారు. పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదరభావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉంటారని తెలిపారు. చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు. వక్ఫ సవరణ బిల్లు 2024ను వ్యతిరేకించాలని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, మైనార్టీ నాయకులు నజీమ్, మహిమూద్, ఊటుపల్లి బోగ్దాద్, ఖాజా, సదర్ ఖలీల్, మోయిన్ అఖిల్, మోయిన్ పాషా, గూడెం ఖలీల్, సాదిక్, రాహుఫ్, మొహమ్మద్ షఫీ, గౌస్ భాయ్, షేర్ ఖాన్, కలీం ఖాన్ అక్రమ్ ఖాన్, ఫరీద్ పాషా, మొయిజ్, ఫెరోస్ పాషా, మోక్తియార్ పాషా, ముబెర్ ఖాన్, ఇంతియాజ్ ఖాన్, పైమోద్దీన్, అజిజుద్దీన్, జహీరోద్దీన్, ఇతర మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పర్వదినం-ఎం.డి.సిరాజ్‌కు ప్రముఖుల శుభాకాంక్షలు



ఘట్‌కేసర్, మేజర్న్యూస్(మార్చి, 31): రంజాన్ పర్వదినం పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు ఎం.డి.సిరాజ్ బ్రదర్స్ ఆహ్వానం మేరకు ఘట్‌కేసర్ ప్రముఖ నాయకులు ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బాలాజీనగర్ లోని ఆయన నివాసానికి వెళ్లి రంజాన్ వేడుకల్లో పాల్గొని సిరాజ్ కుటుంబసభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి ఘట్‌కేసర్ మండల మాజీ ఎంపిపి-మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఎఫ్ఎస్‌సిఎస్ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, ఎఫ్ఎస్‌సిఎస్ డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్‌లు బండారి అంజనేయులుగౌడ్, బేతాళ నర్సింగ్‌రావు, ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ పరుశురామ్, నాయకులు దేవరకొండ పద్మరాజాచారి, పల్లె విజయ్‌కుమర్‌గౌడ్, కృపానిధి, బిజిలి సదానంద్, జేఏసీ సభ్యులు బచ్చు నగేష్‌గుప్తా, కమలాకర్, డాక్టర్ ములుగురం జంగయ్య, నాయకులు భానుక నవీన్, శ్రీధర్, యూనివర్సల్ యూత్ సభ్యులు, మీడియా ప్రతినిధులు సిరాజ్‌ను ఆయన నివాసంలో కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలుపగా వీరిని సిరాజ్ శాలువాతో సన్మానించారు. అనంతరం అతిథులు పండుగ ప్రత్యేకమైన షీర్‌కుర్మాను స్వీకరించారు.

# ల్యాబ్ టెక్నీషియన్ కల్లెం కిష్టయ్యకు ఘన వీడ్కోలు

- డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఉమా గౌరీ చేతుల మీదుగా ఘన సన్మానం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మార్చి 31): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నారపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ల్యాబ్ టెక్నీషియన్ (గ్రేడ్-2) కల్లెం కిష్టయ్య పదవీ విరమణ సభ ఎంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ సి. ఉమా గౌరీ ముఖ్య అతిథిగా పాల్గొని, ఆయనకు ఘన సన్మానం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ శోభన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమా గౌరీ మాట్లాడుతూ, కిష్టయ్య నాలుగు దశాబ్దాల పాటు ప్రభుత్వ ఆరోగ్య రంగానికి అందించిన సేవలను అభినందించారు. ఆయన నిబద్ధత, కృషి, రోగుల పట్ల హృదయపూర్వక సేవాభావం ఆరోగ్య శాఖకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో ఆనందకరమైన జీవితం గడపాలని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కిష్టయ్య - సుధా మాధురి దంపతులను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి కీసర డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ సత్యవతి, ఎన్‌హెచ్‌ఎం ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ గీత, సూపర్వైజర్ భోగి ప్రకాష్ తదితరులు హాజరై, కిష్టయ్యకు తమ అభినందనలు తెలియజేశారు. నారపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.



# చలివేంద్రంలో తైద అంబలి



యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 31): మండల కేంద్రంలో వేసవిలో చలివేంద్రాలతోనే బాటసారులు ప్రయాణికుల దాహార్తి తీరుతుందని చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మానవతా దృక్పథంతో మాజీ సర్పంచ్ దివంగత నేత పేరి నారాయణరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు రాజేందర్ రెడ్డి చేస్తున్న సేవ అభినందనీయమన్నారు. ప్రతి యేడాది వేసవిలో ప్రతి సోమవారం చలివేంద్రంలో రాగి జావా( అంబలి)తో చేస్తున్న సేవను కొనియాడారు, కూరగాయలు మార్కెట్ లో ప్రజలు ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవి కాలంపూర్తయ్యే వరకు ప్రతి చలివేంద్రంలో ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మాజీ కో ఆప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి గొల్ల చందు,యూత్ అధ్యక్షులు మారుతి,అధ్యక్షులు అశోక్ నాయి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడీ పట్లొళ్ళ శ్రీకాంత్ రెడ్డి



ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 31): మండల కేంద్రంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, మండల నాయకులతో కలిసి ఎంఐఎం నాయకుడు మహమ్మద్ మోయుష్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధారూర్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంతోష్ కుమార్,యాత్ర గౌడ్,యువజన విభాగం మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,వంశీ కృష్ణా గౌడ్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఎంతగానో ఉపయోగ పడుతాయి

- కార్ల్ అకాడమీ నిర్వాహకులు మూలే నళిని మధుసూదన్, అవినాష్ రెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 31): యాంత్రిక జీవనంలో క్రీడలు ఎంతగానో ఉపయోగ పడుతాయని, క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం సొంతమవుతుందని నిర్వాహకులు మూలే నళిని మధుసూదన్, అవినాష్ రెడ్డి లు అన్నారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని కార్ల్ బ్యాడ్మింటన్ అకాడమిలో ఉగాది పండుగను పురస్కరించుకొని అంతర్గత పోటీలను నిర్వహించగా క్రీడాకారులు ఉత్సాహభరితంగా పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌లో ప్రొఫెషనల్ టీమ్ మరియు అడ్వాన్స్‌డ్ టీమ్ లు గా రెండు విభాగాలలో పోటాపోటీగా మ్యాచ్‌లు జరిగాయి.ప్రొఫెషనల్ టీమ్ విజేతలుగా సాధిక్, సంతోష్ లు నిలువగా, రన్నరప్ నవీన్,రవి ఉత్తమ క్రీడాకారునిగా తేజవర్ధన్ రెడ్డి నిలువగా, అడ్వాన్స్‌డ్ టీమ్ విజేతలుగా సూరజ్-హరి రన్నరప్ గా రవీందర్ - ఆనంద్,ఉత్తమ క్రీడాకారునిగా వంశీదర నిలిచారాని నిర్వాహకులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి తరం ఉరుకుల పరుగుల యాంత్రిక జీవనంలో క్రీడలు నిశ్చల జీవనానికి ఎంతగానో ఉపకరిస్తాయని, సమాజంలో అనేక మంది అసాధారణ జీవన శైలితో ఊబకాయం, అధిక బరువు సమస్యలతో పాటు మానసిక ఒత్తిడిలతో సహజీవనం చేస్తున్నారని వాటిని దూరం చేసేందుకు క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు.

# బిఆర్ఎస్ సభాస్థలిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పిటిసిలు


సభాస్థలిని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పిటిసి, నాయకులు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 31): కడ్తాల్ మండలం చరికొండ గ్రామపంచాయతి పరిధిలోని బోయిన్‌గుట్టతాండలో ఏప్రిల్ 2న నిర్వహించే బిఆర్ఎస్ సభకు మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు హాజరవుతున్న నేపథ్యంలో సోమవారం సభాస్థలిని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్‌లు స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్‌లు మాట్లాడుతూ హరీష్ రావు రాకను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నియోజకవర్గం నుండి ప్రతి కార్యకర్త ముందుకు వచ్చి సభను విజయవంతం చేయాలని నాయకులకు సూచించారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబాలపల్లి పరమేష్ , సింగిల్‌విండో చైర్మన్ వెంకటేష్ , మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, వెల్దండ మాజీ జడ్‌పిటిసి విజితారెడ్డి, మాజీ సర్పంచులు భారతమ్మ నర్సింహ్మాగౌడ్, యాదయ్య, రవీందర్‌రెడ్డి, హరిచంద్‌నాయక్, సుంకరి భాగ్యమ్మ జంగయ్య, మాజీ ఎంపిటిసిలు పాత్లావత్ లచ్చిరామ్ నాయక్, ప్రియా రమేష్ బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు జోగు వీరయ్య, రామకృష్ణ జంగయ్య, శ్రీను, అంజి, సోమ్లా, బాబూజీ, రాజేష్. వినోద్, గోపాల్, వెంకటయ్య, రాజు, పర్వతాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చౌదరి గూడెంలో ఘనంగా రంజాన్ ప్రార్థనలు

## ● ముస్లిం సోదరలకు రంజాన్ శుభాకంక్షలు తెలియచేసిన చలివేంద్రం రాజు ● మండల పరిధిలోని ఆయా గ్రామాల ముస్లిం, సోదరులు

జిల్లేడు-. చౌదరి గూడెం. మేజర్ న్యూస్:(మార్చి 31): చౌదరి గూడెంలో నీ ఈద్గా దగ్గరకు సోమవారం నాడు ఘనంగా రంజాన్ ప్రార్థనలు పెద్ద ఎత్తున జరిగాయి. ఇసందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ నెలరోజుల పాటు కటో ర దీక్ష చేశారని ఆయన తెలిపారు. అనంతరము సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల. నుండి వచ్చిన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సయాధు హఫీజ్. చౌదరి గూడెం మాజీ ఉపసుర్పంచ్ కలిల్. హెూటల్ అజ్మరి. కాన్ సబ్. అలిం. ఇస్మాయిల్. టెక్ మైనొద్దిన్. మైముద్. అక్రమ్. సద్దాం. ఎజాస్ అలీ. అయుబు. అన్వర్. మన్సూర్. బుడ్డ మైముదు. జని. బాబు. లాల్ పడ్ కైసర్. ఎల్కా గూడ కాజమియ. కరీం. రియాజ్. జంగిర్. ఇంద్ర నగర్ జబ్బార్ తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్ ప్రార్ధనలు


ఆమనగల్లు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు.

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 31)రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఆమనగల్లు, పట్టణంతోపాటుమండలము లోని వివిధ గ్రామాలలో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ ప్రార్ధనలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసిన ఈద్గాల వద్ద వారు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ప్రార్ధన లలో వివిధ పార్టీల నాయకులు పాల్గొని అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో రంజాన్ వేడుకలలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొని ముస్లిం సోదరులకు పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచంలో సర్వ మతాల సారాంశం ఒక్కటేనని, సర్వ ధర్మాలు జీవ కోటి పరిరక్షణ కోసం తోడ్పాటు అందిస్తాయని చెప్పారు. నెలరోజుల ఉపవాస దీక్ష లో ఎంతో మహత్యం ఉంటుందని, దానితో ప్రశాంతమైన జీవనం సాగిస్తారని పేర్కొన్నారు. పేదలను ఆదుకోవడం, దానధర్మాలు చేయడం రంజాన్ మాస ప్రత్యేకత అని వారు తెలిపారు. కార్యక్రమాలలో మత గురువులు, వివిధ పార్టీల నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# శంకర్పల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు...



శంకరపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 31)..... శంకర్పల్లిలో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముస్లింలు ఈద్గా లో ప్రార్థనలు చేసి, ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఈద్గాకు వెళ్లి, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. 30 రోజుల ఉపవాస దీక్ష తర్వాత ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# జ్యోతిరావు పూలె జయంతిని ఘనంగా నిర్వహించండి

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్) మహాత్మా జ్యోతి రావు పులే ఉత్సవాల ఆహ్వాన కర పత్రన్ని సోమవారం రాజేంద్రనగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ మహనీయుని ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కమిటీకి సూచించారు. మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవస్థాపక అధ్యక్షుడు కె కృష్ణమ చారి మాజీ అధ్యక్షులు డి సత్యనారాయణ ముదిరాజ్ కరణం యాదయ్య ముదిరాజ్ అడికే అర్జున్, భంగి శ్రీను, మల్లికార్జున గౌడ్ కొండల్ యాదగిరి ప్రస్తుత ఉత్సవాల అధ్యక్షుడు బండారి శంకర్ ఉపాధ్యక్షులు నారమోని రాధ కృష్ణ కొంపల్లి జగదీష్ వేముల రమేష్ కె హరికిషన్ జి కె కిరణ్ చారి ప్రధాన కార్యదర్శి ముడుమాల శ్రీకాంత్ సంయుక్త కార్యదర్శిలు మామిళ్ళ మహేష్ దయానంద్ రాసారీ ప్రశాంత్ గౌడ్ యం జి విజయ్ కోశాధికారి పుంజ్జాల శ్రీనివాస్ గౌడ్ ఉప కోశాధికారి వర్కల చందు మీడియా సెల్ కన్వీనర్ బుడిగేల బాబు రావు సలహాదారులు కాసోజు మల్లేష్ చారి స%శీ%బారపు వెంకటేష్ నేత రాధా కిషన్ నారాయణ సురేష్ రాజు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# మైలారదేవపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా వెంకటేష్ నియామకం



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్) ప్రజా సమస్యల పరి ష్కారమే ద్యేయంగా పనిచేస్తా ను అని బిఆర్ఎస్ పార్టీ నూ తన అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవ ర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోల కార్తీక్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం నియామకపాత్రని అందచేశారు ఈ సందర్బంగా వెంకటేష్ మాట్లాడుతూ బస్తిలో కాలనీలో ఉన్న సమస్యలను తెలుసుకోవడం తో పాటు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కారం అయ్యో విధంగా చూస్తాను అని అన్నారు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉంది అన్నారు సబితా ఇంద్రారెడ్డి, పట్లోల కార్తీక్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో కోలన్ సుభాష్ రెడీ రమేష్ ముదిరాజ్ రాముయాదవ్ రఘుయాదవ్ సూర్యం తదితరులు పాలుగోన్నారు.

# రేపే సన్న బియ్యం పంపిణీ

## - షాద్ నగర్ మార్కెట్ చేర్ పర్షన్ సులోచన కృష్ణారెడ్డి తెలిపారు

జిల్లేడు-. చౌదరి గూడెం. మేజర్ న్యూస్.(మార్చి. 31):
షాద్ నగర్ నియోజకర్గంలో నీ అన్ని మండలాలలో రేపే నిరుపేదలకు మంగళవారం నాడు మన ఉమ్మడి మండలాల చౌదరి గూడెం లో నీ 1. రేషన్ షాపు లో. మరియు కొందూర్గు లో నీ రేషన్ షాపు 2, 3, రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభము జరుగుతుంది. ప్రారంభానికి షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే వీర్లా పల్లి శంక రన్న వస్తారని మార్కెట్ చేర్ పర్సన్ ఏ. సులోచన కృష్ణారెడ్డి తెలిపారు. ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ లు. మాజీ ఎం పి టి సి లు, ఎస్సి. ఎస్టీ. బిసి, మైనార్టీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆమె కోరారు..

# చౌదరి గూడెం ఆర్య సమాజములో కన్నా శాంతి వనము రామచంద్ర మిషన్ ఆధ్వర్యములో ధ్యనోత్చవము, మెడిటేషన్, యోగా

## - 3 రోజుల పాటు ఉచిత శిక్షణ..

జిల్లేడు- చౌదరి గూడెం. మేజర్ న్యూస్:( మార్చి,31): మండల పరిధిలోని ఆర్య సమాజ ము లో సోమవారం నాడు ఉదయం 7 గంటలకు యోగ ధ్యానము ప్రారంభము అయిందని రామచంద్రన్ మిషన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ యోగ ధ్యానము చేయుటకు వయసుతో పనిలేదని ఆయన తెలిపారు. చేగురులో ఉన్న కన్నా శాంతి వనము ఆధ్వర్యములో ఇక్కడ మూడు రోజుల పాటు మెడిటేషన్ తో పాటు ఉచిత యోగ ధ్యానము ఆధ్యాత్మిక శిక్షణ ఉంటుందని ఆయన తెలిపారు. ఇక్కడ స్వచ్ఛందంగా యువకులు మంచిగా పాల్గొన్నారని ఆయన అన్నారు. ప్రతి రోజు ఉదయం 7. నుండి ఎనిమిది గంటల వరకు ఈ కార్యక్రమము జరుగుతుందని రామచంద్ర మిషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మచ్చ సుధాకర్ రావు. కోనేరు శ్రీనివాస్. మిట్టే చినయ్యి. గంగా బస్వరాజ్. మరియు ఆర్య సమాజ కమిటీ వారు పాల్గొన్నారు.

# షాబాద్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు

షాబాద్ మేజర్ న్యూస్ ( మార్చ్ 31 ) : రంజాన్ పండుగ సందర్భంగా షాబాద్ మండల కేంద్రంలో గల ఈద్గాలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ శ్రీ ఎలగంటి మధుసూదన్ రెడ్డి స్థానిక ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థన చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది,హైతాబాద్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ ఖాజామియా పటేల్,బురాన్ ఏర్పాటు చేసిన విందులో పాల్గొనడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ ,మాజీ ఎం.పీ.టీ.సీ. లు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్,మాజీ సర్పంచులు, శ్రీనివాస్ గౌడ్, లింగం, మహేందర్ గౌడ్, రవీందర్ నాయక్, జనార్ధన్ రెడ్డి, ఖజామియా పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ ,సుభాష్ రెడ్డి, రఫిక్, దయాకర్, శేఖర్, సత్యం, చేవెళ్ల స్వామి, దండు రాహుల్, గౌరీశ్వర్, మహమ్మద్ బురాన్, మహమ్మద్ దస్తగిరి ,గౌస్, కుదూస్ పాల్గొనడం జరిగింది.